Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO

Editor S SAMBHU PRASAD

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 1-4-43 No. 1

ట్యునీసియా :

బౌ ద్రెఫ్ ఆక్రమణము

బ్రిటిషు అమెరికను సేనల కలయిక

లండను, మార్చి 31:—

మారెత్ కోటలు ప్రదేశమును ఆక్రమించి ముందుకుపోయి ... ఒక ప్రాంతమును సాధించి ... ఆక్రమించెను.


జర్మనుల ఆక్రమణమున ... సుండి అమెరికను సేన ... పోరు మైళ్లదూరమున ఉన్నది. కొబట్టి ... బ్రిటిషు సైన్యమును అమెరికను సేనయు ఇప్పటికి చేర్చుకొని ఉన్నవి.

8వ సేన ప్రతిబంధకము

... ట్యునీసియాలో ... ట్యునీసియా ... ప్రథమ బ్రిటిషు సైన్యము ... సేనను పట్టుకొనెను.

ఉత్తర ట్యునీసియా

... ప్రదేశమును ... జర్మను సేన ...



శత్రువు ప్రయత్నము

ఈ ప్రదేశమున గేబ్సుకు 11 మైళ్లు ఉత్తరమున వాడి అకరిట్ వద్ద ... జర్మను సేన నిలబడి యుద్ధము చేయుచున్నది ...

శత్రువు తిరుగుబాటు ... ఒక్క కోట తప్ప ప్రథమ బ్రిటిషు సైన్యమునకు కలిగిన నష్టము ...

విమాన దాడులు

ముఖ్యమైన జంక్షను అమెరికనులచే జిక్కినది

ఆరు అక్షిసు నష్ట యినావలముల

బెంగాలులో మంత్రులపాలనకు స్వస్తి

గవర్నరుగారు సర్వాధికారములు వహించిరి

కలకత్తా, మార్చి 31:—

బెంగాలు రాష్ట్రీ గవర్నరు 1935 సంవత్సరపు ఇండియా ప్రభుత్వ శాసనమునందలి 93 వ సెక్షను అనుసరించి రాష్ట్రీ పరిపాలనమును స్వయముగా నిర్వహించుచున్నారని ప్రభుత్వభవనమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

ప్రభుత్వమునాకు ఖర్చులు జేకూరారు

93-వ సెక్షను అమలు

... ఇండియా ప్రభుత్వ శాసనము వంచలి 93 సెక్షనును అమలు చేయుట తప్ప గవర్నరుకు గత్యంతరము లేకపోయెను ... గవర్నరుగారు ప్రొక్లమేషను జారీచేసి, రాష్ట్రపరిపాలనమును స్వయముగా నిర్వహించ గడంగెను.

సాధ్యమైనంత త్వరలో క్రొత్త మంత్రివర్గము

శాసనసభ మెజారిటీ విశ్వాసము పొందినట్టియు, స్థిరమైనట్టియు, ప్రజాభిప్రాయము ... మంత్రివర్గ మేర్పడిన ... ప్రొక్లమేషనును రద్దుచేయ గవర్నరు సంకల్పించుచున్నారు ... సాధ్యమైనంత త్వరలో ... మంత్రివర్గ మేర్పడవలెనని గవర్నరు హృదయపూర్వకముగా వాంఛించుచున్నాడు.

గవర్నరు ప్రొక్లమేషను

బెంగాల్ గవర్నరు ఈ క్రింది ప్రొక్లమేషను జారీచేయుచున్నాడు.—

1935 సంవత్సరపు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టు ననుసరించి రాష్ట్రములో పరిపాలనము శాసనాను సారముగా జరుగుటకు వీలులేదని ...

మంత్రుల రాజీనామా

మంత్రివర్గ మేర్పరుచుటకు గవర్నరు ప్రయత్నము

ఫజ్లుల్ హక్కుగారును, ఆయన మంత్రివర్గమునందలి యితర మంత్రులును గవర్నరును కలిసి మాట్లాడినతరువాత ... సర్. నాజిముద్దీన్ గారు కూడ గవర్నరును కలిసికొని మాట్లాడెను.

బెంగాలులో సాధ్యమైనన్ని పార్టీలవారితో కూడిన మంత్రివర్గ మేర్పరుచుటకుగల అవకాశములను గూర్చి విచారణ జరిపి విచారణ ఫలితమును తెలుపవలసినదిగా గవర్నరు సర్. నాజిముద్దీన్ గారిని కోరినట్లు తెలియుచున్నది ...

ముస్లింలీగు కార్యవర్గములో విచారణ

నేడు బెంగాల్ ముస్లింలీగు కార్యవర్గ సభ ఎస్. ఎస్. సుహ్రావర్దీగారి భవనమున సమావేశమై ప్రధాని హక్కు రాజీనామా నిచ్చుటవలన నేర్పడిన స్థితిగతులను చర్చించెను ...

గవర్నరు అక్రమ చర్య ఖండన

కలకత్తా, ఏప్రిలు 1:—

...

(2 పేజి చూడుడు)

గాంధిజి ఆరోగ్యం

డా. గజ్జరుగారి పరీక్ష

బొంబాయి, మార్చి 31:—

గాంధిమహాత్మునకు నిరాహారదీక్ష ...

శ్రీమతి సరోజని దేవి

ఆరోగ్యస్థితి గూర్చి డా. రాయి ప్రకటన

పూనా, మార్చి 31:—

డా॥ విధాన చంద్రరాయిగారు బొంబాయినుంచి యీవాళ పూనా వచ్చారు. వీరు సస్సూను ఆసుపత్రికి వెళ్లి శ్రీమతి సరోజినీదేవిగారిని పరీక్ష చేశారు.

డా॥ రాయిగారు సరోజినిగారినిగురించి ఈ క్రింది ప్రకటన చేశారు.

"సరోజినిగారు ఆరునెలలవరకున్నూ సంపూర్ణమైన విశ్రాంతిని పుచ్చుకోవలెను ... నిరంతరము ... "

6 నెలల విశ్రాంతి

శ్రీమతి సరోజినిగారు మళ్లీ సంపూర్ణారోగ్యమును దారుఢ్యమును కలిగివుండవలెనని కోరేవారందరున్నూ ఆరునెలలవరకున్నూ యీమెను యేలాటి శ్రమయు కలుగజేయకూడదు ... డాక్టరులకు గొప్ప సహాయం చేసినవారవుతారు.

డాక్టరు రాయిగారు పూనానుంచి యీవాళ రాత్రి మళ్లీ బొంబాయి వచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మిగారి కుమార్తె విడుదల

అలహాబాదు, మార్చి 31:—

పండిత జవహరలాలుగారి సోదరి శ్రీమతి విజయలక్ష్మిగారి కుమార్తె కుమారి చంద్రలేఖగారిని అధికారులిదివరకు విచారణలేకుండానే నయినీటాలు జయిలులో డిటెన్యూగా వుంచారు. అధికారులు యీవాళ కుమారి చంద్రలేఖగారిని వదిలి ...

శ్రీమతి విజయలక్ష్మిగారి పెరోలు గడువు పొడిగింపు

నవర్నరులకు రూ 2½ వేల కానుక

రాయబారం వెళ్లడం

కేవలం నిరుపయోగమని నాయకుల నిర్ణయం

ఢిల్లీ, ఏప్రిలు 1:—

నాయకుల ప్రతినిధివర్గంవారు రాజప్రతినిధితో సంభాషించడానికి ... ప్రత్యేక ప్రతినిధి

మెమోరాండం ప్రత్యుత్తరం ప్రకటన

...

శాసనసంఘాల సభ్యుల అభిప్రాయాలు

"రామున్ను రాజప్రతినిధియున్ను ... అన్ని విషయాలను గురించి సావకాశంగా చర్చించాలని నాయకులు అనుకున్నారు ..."

... ప్రాయపడుతున్నారు. (అ. ప్రె.)

కాకససులో సోవియటు లాభము

అనస్త స్యేవస్కయా స్వాధీనమైనది

మాస్కో, ఏప్రిలు 1:—

కాకససులో ... ప్రదేశమున జర్మనుల ముఖ్యస్థానమును అనస్త స్యేవస్కయా గ్రామం రష్యనులు తమవశము చేసికొనిరి.

డానెట్సు నదివద్ద పోరాటము

...

రావా వద్ద

స్మాలెన్సు రంగం

బెంగాలుపై జపాను విమానదాడి

ఢిల్లీ, మార్చి 30:—

నిన్న మార్చి 30 తేదీ ఉదయం, 23 జపాను విమానాలు బెంగాలు రాష్ట్రములోని ... బాంబులు వేసెను ... బ్రిటిషు విమానాలతో పోరాటములు జరిగెను ...

స్టేటు కౌన్సిలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 1:—

... (అ. ప్రె.)



సీసా 1 కి

1 రూపాయి.

ప్రకటనలు

బళ్లారిజిల్లా ఆదోనితాలూకా బదినే

హాళు గ్రామం కాపురస్థులుగానుండిన నా తండ్రి గేటు మాం నిప్పురామయ్య, ఇంటి తండ్రి శాకలు, ఎంపాదించిన చరస్థిరాస్తులు బదినేహాళు – వానావాస్ గ్రామాలలో గలవు. ఈ ఆస్తులు అవిభక్తకుటుంబమునకు చెంది నవి. నాతిమ్మక్క్లు, గురులింగయ్య, మల్లయ్య వగైరా ఆస్తులను జోలాటి పరాధీనముచేసి నన్నూ, నాకు ఏవిధమైన బాధ్యత యుండేదు.

పోలీశాపురం: } యం. గురుసిద్ధయ్య,
ఆదోని, 29–3–43. } (బదినేహాళు).

ఇండియూలయుగా వి. పెరుమాళ్

చెట్టి అండ్ సన్సు వారు నోటీసు ఇచ్చున దేమనగా, రావుబహదూరు సి. టి. ఆళ్వార్ చెట్టిగారు ఆరోగ్యకారణములచే సంపూర్ణ మగు విశ్రాంతి తీసికొనవలసినదిగా సలహా పొందియుండుటచేత ఈ క్రింది * 3 వ్యాపార సంస్థలనుండి 1-4-1943 లగాయతు విర మించుకొనినారు.

ప్రజలు తమకు చూపించియుండిన ఆదర శాభిమానములకు రావుబహదూరు సి. టి. ఆళ్వార్ చెట్టిగారు తమ కృతజ్ఞత తెలుపుచు ఇకముందుమాద ఓ కట్టి యభిమానము నే కన బరచుచుండేగలందులకు కోరుచున్నారు.

* 1. వి. పెరుమాళ్ చెట్టి & సన్సు.
2. హాల్ అండ్ కో.
3. మ్రదాసు పెన్సిలు ఫ్యాక్టరీ.

వేలం నోటీసులు

విజయనగరం ఎస్టేటు యిలాకా

బాలురాజాలోచేసిన అన్నంరాజు పేట ఫారంతోటాకు అంటు మామిడి తోటలు యొక్క ఫలసాయము అలమండ ఎస్టేటువద్ద 8-4-1943 తేదిని మధ్యాహ్నము 3 గంటలకు ఎస్టేటు కలెక్టరుగారిచే వేలం వేయబడును గాన వలయువారు వేలంలో పాడుకొన వచ్చును.

ఎస్టేటు కలెక్టరు.

రాజమండ్రి మోరంపూడి రోడ్డున

శ్రీ శ్రీసత్యనారాయణ స్పిన్నింగు మిల్లు 9 వ ఏప్రియలు 1943 సంవత్సరం శుక్ర వారం పగలు 10 గంటలకు మిల్లు ఆవరణవద్ద బహిరంగముయిన వేలంలో ఏకపాటుకు కవులు కియ్యబడును. ఈదిగువ వివరించినటు వంటి కండిషన్లు తూర్పుగోదావరి జిల్లాజడ్జి గారివల్ల ఏర్పాటు చేయబడినవి. కావలసిన పాటుదారులు ఆహ్వానం హాజరు కావలెను.

Conditions

1. పాట కోర్టువారు అంగీకరించిన తేదీ లగాయతు ఒక సంవత్సరం కవులు జరుప బడును.

2. పాటమొత్తంలో సగం సొమ్ము వేలం వేసిన తక్షణమే రిసీవరుగారివద్ద దాఖలు చేయవలెను.

3. పాట పాడినవారు సదరు పాట కోర్టు వారివల్ల అంగీకరించబడిన తక్షణం మిల్లు స్వాధీనం చేసుకోవచ్చును.

4. మిగిలిన సగం సొమ్ము, పాట కోర్టు వారు అంగీకరించిన తేదీలగాయతు ఆరు వారములలో రిసీవరుగారివద్ద డిపాజిట్టు చేయవలెను.

5. పాటదారు అట్లు దాఖలు చేయని యెడల రీజా రద్దుచేయబడును. అప్పుడు సదరుమిల్లు తక్షణమే రిసీవరు గారిచే స్వాధీనం చేయబడవలెను. అట్లు ఖాళీచేయని యెడల రిసీవరుగారు మిల్లులోనుండి సదరు లెస్సీని తొలగించెదరు. లెస్సీకి ఆదివరలో డిపాజిట్టు చేసినసొమ్ము ఏమిన్నీ వాపసు చేయబడదు.

6. మిల్లుకు కావలసిన పరికరములు మరమ్మతులన్నియు కవులుదారే చేసుకో వలెను. విద్యుచ్ఛక్తి ఉపాయలకు మించిన మర మ్మత్తులన్నియు, ముందుగా కోర్టువారి అను మతినిపొంది రిసీవరు చేయవలెను.

7. కవులుదారుకు మిల్లున్నూ, మిల్లు తాలూకు మెషనరీయున్నూ వనిముట్లున్నూ మాత్రమే యివ్వబడును. మిల్లుతాలూకు స్టోర్సుకు ఏంకిమాత్రమున్నూ అధికారము లేదు. కాని రిసీవరువద్ద క్రయముకు పుచ్చు కోవచ్చును.

8. ఈ మిల్లుకు సంబంధించిన యావత్తు పన్నులున్నూ పై సెస్సులున్నూ రాలున్నూ కవులుదారే చెల్లించుకోవలెను. War insurance, Fire insurance, premia మాత్రం రిసీవరువల్ల చెల్లించబడును.

9. కవులు ఆఖరుకాగానే కవులుదారు మిల్లును రిసీవరుకు స్వాధీనం చేయవలెను. అట్లు చేయనియెడల నుగనోక్రింద రోజువారీపాటు మొత్తముకు చెల్లింపు వసూలు చేయబడును.

10. ప్రస్తుతపు కవులుదారైన పిరవాంచ శ్రీ వెంకటకృష్ణయ్యగారు పెట్టించిన సామానులను వారు తీసుకుపోవచ్చును.

11. కవులుదారు రు 25,000/- లకు హామీ యివ్వవలెను.

బి. రామారావు,
(రిసీవరు వి. బాపయ్యచౌదరి తరఫు అడ్వకేటు)


గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ ద్వాదశి 1943 సం॥ ఏప్రెల్ 2 శుక్రవారం

శ్రీ స్వా ఉ 8-52 ప్ర తె 6-49 శత రా 9-36 నక్షత్రం శేషం 7-13 మొ. వ-రా 3-44 మొ 5-16 ఘ.

బ॥ చతుర్దశి ఏప్రెల్ 3 శనివారం

శ్రీ ఎను తె 5-8 పూర్వాభా రా 8-30 నక్షత్రం రా 5-49 మొ.



ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ ఏకాదశి

గురువారము

వింత షరతులు

కామన్సుసభా చర్చను గురించి విమర్శిస్తూ, గాంధి మహాత్ముని పశ్చాత్తాపం ప్రకటించేవరకూ బ్రిటిషు ప్రభుత్వం తన పట్టు దల వదలనట్టు ఎమెరీ ప్రసంగధోరణినిబట్టి స్పష్టమైందనీ, రాజప్రతినిధి వద్దకు రాయబారం వెళ్లబోతూవున్న నాయకులకు బహుశా ఇదే సమాధానం కావచ్చుననీ నిన్న మేము సూచించాం. రాజప్రతినిధి వద్దకు రాయబారం వెళ్లే ప్రయత్నం విరమించుకున్నట్టు ఇవాళ ఢిల్లీనుంచి వచ్చిన వార్తవల్ల మా అనుమానం ఖాయమైంది. 'రాయబారం వెళ్లకముందే రాజ ప్రతినిధి నం చెప్పబోతాడో, అది భారతమంత్రి తన ఉపన్యాసంలో చెప్పివుండటంచేత, ఎమెరీగారి మాటలనే రాజప్రతినిధి తిరిగి వల్లించేపక్షంలో ఈ రాయబారం వెళ్లడమే వృథా' అని రాయబార సభ్యులలో వొకరు వెల్లడించినట్టు మా ఢిల్లీ స్వకీయ విలేఖరి రాస్తున్నాడు.

రాయబారం వుపసంహరించ బడటానికి మరొక ముఖ్య కారణం లేకపోలేదు. రాయబార సభ్యులు రాజప్రతినిధితో చర్చించదలచిన అంశాలను వివరంగా ముందు వ్రాసి పంపమని రాజప్రతినిధి కోరారు. నాయకులు అందుకు సమ్మతించారు. వెంటనే రాజప్రతినిధి సమాధానాన్ని రాయబారులు వినవలెనన్నారు. నాయ కులు అందుకూ సరే నన్నారు. విన్న తరవాత మరి మాట్లాడ గూడదు, ప్రశ్నించగూడదు, చర్చించ గూడదు; రాయబార తంతు అంత టితో ముగియవలసిందే' నన్నారు! అనగా, రాజప్రతినిధిన్నీ నాయకు లున్నూ వొకరి అభిప్రాయా లొకరు గ్రహించడమే కాకుండా, మనః పూర్వకమైన సంప్రదింపుల వల్ల, పరస్పరం వొకరి అభిప్రాయా లొకరు మార్చటానికి ప్రయత్నించ రాదన్నమాట. కమపులో లేని ఆపేక్ష కావలించుకుంటే వస్తుందా? ముందుగానే ఇన్ని షరతులతో బిగించబడిన ఆ రాయబారంయొక్క ఫలితం అనుకున్న దానికంటె భిన్నంగా వుంటుందా? అందుచేత వ్యవహార దక్షతగలవారు, లోకజ్ఞులైనవారు, ఆత్మగౌరవం కాపాడుకో దలచినవారందరూ ఏవిధంగా ప్రవర్తిస్తారో ఈ రాయబారం వుప సంహరించు కోవటంలో నాయకు లిప్పుడు అదేవిధంగా ప్రవర్తించారు. గాలి చోరటానికి కూడా సందు లేకుండా ఎమెరీగారు తలుపు బిడాయించేశారు. అసాధారణమైన, అత్యాశ్చర్యకరమైన షరతులు విధించి రాయబారం నిరుపయోగంగా చెయ్యడంవల్ల లిన్‌లిత్‌గో ప్రభువు ఆ తలుపుకు సీలువేశారు.

కామన్సుసభా చర్చపైన వ్యాఖ్యానం చేస్తూ, నిర్బంధంలో వున్న గాంధి మహాత్మునితోనూ, కాంగ్రెసు నాయకులతోనూ బయట వుండే నాయకులు సంప్రదించటానికీ, గాంధిమహాత్మును తక్కిన కాంగ్రెసు నాయకులతో కలిసి ఆలోచించటానికీ ప్రభుత్వంవారు అవకాశాలు కల్పించవలెననీ, భారత నాయకులను బ్రిటిషు ప్రభుత్వం లండనుకు ఆహ్వానించవలెననీ మాంచెస్టర్ గార్డియన్ పత్రిక కొన్ని సూచనలను చేసింది. 'ఆ సూచనలలో కొన్నిటికి ఆక్షేపణ లున్నప్పటికీ, ప్రభుత్వం చేయ దగిందీ, చేయగలిగిందీ ఇంతకన్నా మరేదీ లేనేలేదా; చర్చిల్ గారు చెప్పినట్టు 1944 లోనో, 1945 లోనో, మరెప్పుడో హిట్లరును వోడించేంతవరకూ కాంగ్రెసు నాయకులందరినీ ఈవిధంగా జైలులో బిగించవలసిందేనా, వుపాయాంతరంలేదా' అని గార్డియన్‌పత్రిక సూటిగా ప్రశ్నిస్తున్నది. 'యెయిర్క్‌షైర్ పోస్టు' పత్రిక 'ఎమెరీగారిక్లా పాతపాటలను వల్లించి పార్లమెంటు సమయాన్ని వృథా చెయ్యకపోతే, ఇంతకంటె మేం చేసేదేం లేదని ఒక్కమాట చెప్పి వూరుకోరాదా' అని రాసింది. అలా వూరుకుంటే భారత మహామంత్రులు గమ వాక్పటుత్వాన్ని ప్రదర్శించుకునే దెక్కడ? తమ సత్య ప్రియత్వాన్ని, సర్వతోముఖ పాండిత్యాన్ని చాటుకునే అవకాశ మెక్కడ?

శ్వేతపత్రం యొక్క సమర్థన తప్ప ఎమెరీగారి ప్రసంగంలో కొత్త దేమీ లేకపోవడం చేత వారి ప్రసంగాన్ని నిన్న మేము విపులంగా వ్యాఖ్యానించలేదు. కాని, ఎమెరీగారి సత్యప్రియత్వానికీ, సర్వతోముఖ పాండిత్యానికీ నిదర్శనంగా మచ్చుకు ఒకటిరెండు ముక్కలు వారిమాటలనుంచే చెప్ప దలచుకున్నాం. ఎమెరీగారిదృష్టిలో ఇండియాలో కాంగ్రెసువారు అల్ప సంఖ్యాకులు! కాంగ్రెసువారు తప్ప ఇండియా యావత్తూ యుద్ధంలో ప్రవేశించటానికి అహమహమికతో ముందుకొచ్చిందని ఎమెరీగారన్నారుగదా, అలాంటప్పుడు శాసనసభలద్వారా భారత ప్రజాను మోదం పొందకుండానే ఇండియాను కూడా యుద్ధంలో చేర్చడం ఎందుచేత?

క్రిప్సు రాయబారం విఫలమవడం భారత రాజకీయపక్షాలకు రాజీ కుదరకనా, జాతీయప్రభుత్వా నికి అధికారం వొప్పగించటానికి బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించకనా? ముస్లింలీగువారే జాతీయ ప్రభుత్వాన్ని నిర్వహించినప్పటికీ అధికారం భారతీయుల అధీనమైతే చాలునని కాంగ్రెసు వారనలేదా?

రాజప్రతినిధి సభలో ఏర్పడిన ఖాళీలకు సమర్థులైన భారతీయులను నియమిస్తామని భారత మహామంత్రులు సెలవిచ్చారు. సల్లుకోట్ల భారతీయుల్లో బ్రిటిషువారికి అక్కరకువచ్చే సమర్థులైన వారెందరైనా వుండవచ్చు, సందేహంలేదు. కాని వీరు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని ప్రభుత్వం వారైనా చెప్పగలరా?

ఎమెరీగారి 'పాండిత్యాని'కి, సత్యసంధతకూ' పైవాటి నన్నిటిని మించిన మకుటంలాంటి మరొకముక్క చిత్తగించాలి. క్రిప్సు ప్రణాళికను గాంధి మహాత్ము వొక్కమాటలో సూత్రప్రాయంగా 'పోస్టు డేటెడ్ చెక్కు' (ముందు తేదీవేసి బడిన హుండీ) అని వర్ణించారు. 'దివాలాతీయబోతున్న బ్యాంకుపై,' అను మరి రెండుమాటలను ఎమెరీ గారు వీటికి ముందు జోడించారు! ఈ మాటలవల్ల బ్రిటిషు ప్రభుత్వం యొక్క నత్తినాన్ని గాంధిగా సూహించినట్లు ఎమెరీగారి కల్పించినవార్తనాను. ఇంతకంటె అభూత కల్పన, అక్రమ ఆరోపణ మరి వుంటుందా? ఐనా, ఎమెరీ బోలిన రాజ్యాంగవేత్తల కిది పరిపాటే!

బెంగాలులో 93-సెక్షను

బెంగాలులో గూడ గవర్నరు రాష్ట్రీయ రాజ్యాంగమును రద్దుచేసి పరిపాలనాధికారము నంతను తానే స్వయముగ వహించెను. కొంతకాల ముగ నా రాష్ట్రమున అధికార వర్గపు పై జరిగిన గమనించు చున్నవారి కిది ఆశ్చర్యము గల్గింపక పోయినను, గవర్నరు సందర్భమున రాజ్యాంగచట్టము నందలి 93-వ సెక్షను నుపయోగించుటను మాత్రము తీవ్రముగ ఖండింపవలసి యున్నది. "ఏ సమయమునసైన, రాజ్యాంగచట్ట నిబంధనల ప్రకారము పరిపాలనను సాగింప సాధ్యము గాని పరిస్థితు లేర్పడినపుడు" మాత్రమే రాజ్యాంగమును రద్దుచేసి పరిపాలనాధికారములను గవర్నరు వహించవచ్చునని ఆ సెక్షనునందు గలదు. బెంగాలునందిపుడేర్పడిన పరిస్థితు లట్టివిగావు. ఆ రాష్ట్రమున రెండు శాసనసభలును పనిచేయు చున్నవి. శాసనసభల విశ్వాసము బడసిన ఫజలుల్‌హక్కుగారి మంత్రివర్గము, ప్రజామోదముతో పరిపాలనను మొన్నటివరకు సాగించుచున్నది. ఆ మంత్రివర్గముపై తేబడిన అవిశ్వాసతీర్మానము లన్నియు గూడ శాసనసభలచే నిరాకరింపబడి మొన్నమొన్నటిదినములు గాలేదు. అయినను, ఫజలుల్‌హక్కుగారిని గవర్నరు ఇంచుమించు నిర్బంధపరచి రాజీనామా నిచ్చునటుల చేసెను. శాసనసభలందధిక సంఖ్యాకబలము గల హక్కుగారు మంత్రివర్గమును సాగించుటకు సిద్ధముగ నున్నంతవరకు, రాజ్యాంగ చట్టము ప్రకారము పరిపాలనను సాగించుటకు వీలులేని పరిస్థితు లేర్పడెనని చెప్పుటయందేమాత్రము నయము కనుపించదు. ఈ సందర్భమున బెంగాలు గవర్నరు వ్యాఖ్యానము నంగీకరించినయెడల, మంత్రివర్గము తనకిష్టములేనంత మాత్రమున, రాజ్యాంగచట్టమును రద్దుచేసి ప్రతి గవర్నరును తాము "స్వయంభువు" లగుటకు ప్రయత్నించవచ్చును.

ఈ ప్రతిష్టంభన తాత్కాలికమే ననియు, ఏప్రిలు 1-వ తేదీనుండి ప్రభుత్వ వ్యయములకు బడ్జెటు ఆక్షేపణల తొలగించుకొనుటకు గాను తాసి రాజ్యాంగ నిబంధనల "సస్పెండు" చేయవలసి వచ్చెననియు గవర్నరు తన ప్రకటనయందు చెప్పి యుంచెను. ఆవిధముగ కొలది రోజులలో శాసనసభల విశ్వాసమునంద గల మంత్రివర్గ మేర్పడుచో శాదమ వారుండరు. కాని, గత 28 తేదీన ఫజలుల్‌హక్కుగారిని తొలగించినపుడు బడ్జెటు ఇంకను ఆమోదింపబడలేదను విష యము గవర్నరుకు తెలియదా? ఈ మూడునాలుగురోజులలోనే, క్రొత్త మంత్రివర్గము నేర్పరుపగలమనియు, ఆ మంత్రివర్గము ద్వారా, శాసన సభలో బడ్జెటు నామోదింప చేయగలమనియు గవర్నరుగారు భావించిరా? బడ్జెటుచర్చ ముగియు వరకైను హక్కుగారిని తొందరపెట్టక నిలిచియుండినచో మునిగిపోయిన దేమి? ఇట్టిస్థితిలో, గవర్నరు రాజ్యాంగమును నిలుపుదలచేయుట అంత తలవని తలంపుగా సంభవించిన పరిస్థితులచే గాదని అనుకోవలసి తప్పదు!

ప్రజలకు కాకితంసప్లై

హెచ్చింపు

మిల్లులలో ఉత్పత్తిని అధికం చేయుట కేర్పాటులు

ఢిల్లీ, మార్చి 30:—

ఇండియాలో వున్న అన్ని కాగితాల మిల్లులలోను కాగితాలు యింకా చాలా హెచ్చుగా తయారుచేయడం విషయంలో ప్రత్యేకంగా పనిచేయటానికి యిండియా ప్రభుత్వమువారు పేపరు ప్రొడక్షను కమీషనరు అనే పేరుగల ఒక ఆఫీసరును నియమించారు. ఇతడు దేశంలోవున్న అన్ని కాగితాల మిల్లులను తనిఖీచేసి యిప్పుడే ఢిల్లీ వచ్చాడు. ప్రతి మిల్లులోను తయారుచేయబడగల కాగితాల హెచ్చుమొత్తం, ఆయామిల్లులలో బాగా తయారుచేయబడదగిన కాగితాలరకం మొదలైన విషయాలన్నిటిని యితడు పూర్తిగా పరిశీలించాడు. ప్రతి మిల్లులోను తయారుచేయబడగల కాగితాల మొత్తమును పూర్తిగా తయారుచేయటానికి యితడు ఏర్పాటు చేశాడు.

మిల్లుల యజమానులందరితోను తమ మిల్లులలో ముఖ్యంగా కావలసిన రకాల కాగితాలను మాత్రమే తయారుచేయవలెను గాని, నాజూకురకాలను తయారుచెయ్యకూడదు, వివిధరకాలకాగితాలను తయారుచెయ్యకూడదు. కొరతవంటివాటికి సప్లయిచేయుటకు చాలా సులభంగా తయారుచెయ్యతగిన కొన్నిరకాలను మాత్రమే కొంతవరకు తయారుచేస్తారు. ఆ రకాలను తప్ప యితర రకాలను తయారుచెయ్యకూడదు" అని ఈ కమీషనరు కాగితాల మిల్లుల యజమానులకందరికి స్పష్టంగా తెలియజేశాడు. ఈ ఏర్పాటులవల్ల మిల్లులలో కాగితాల రకాలను తరచుగా మారుస్తూవుండవలసిన అవసరం తొలగిపోతుంది. నిర్ణయించబడ్డ కొన్నిరకాలనుమాత్రమే విరామంలేకుండా తయారుచేయడానికి వీలవుతుంది.

ఉత్పత్తి అధికమునేయుట

ఈ ఏర్పాటులవల్ల దేశంలో యిప్పుడు తయారవుతున్న కాగితాల మొత్తాలకంటె చాలా హెచ్చు మొత్తాలు తయారవుతాయి. నిరుటికంటె యీ సంవత్సరం యిండియాలో మొత్తం 12000 టన్నుల కాగితాలు అదనంగా తయారవుతాయి. ప్రతి మిల్లులోను యింకటికంటె చాలా హెచ్చుగా కాగితాలుతయారుకావటానికి కావలసిన ఏర్పాటులుకూడా చేశారు. ఇండియాలో తయారయ్యే మొత్తంలో 100 కి 10 వంతున మాత్రమే ప్రజలకిస్తారని యిదివరకు అధికారులు ప్రకటించారు. 100 కి 30 వంతున యిస్తారని అధికారులిప్పుడు మళ్లీ ప్రకటించారు. కాగితం ఖర్చును తగ్గించటానికి కొరతనంతారు చాలాఏర్పాటులను చేసినందువల్లనే ప్రజలకు 100 కి 30 వంతున యియ్యటానికి వీలయింది.

వార్తాపత్రికలకు పర్మిటులు

ఏప్రిలు 10 వ తేది నుండి అమలు

న్యూఢిల్లీ, మార్చి 31:—

ఇదే విధంగ 10 వ తేదీ అనంతరం పర్మిటులలో నిర్ణయింపబడిన కాగితం మొత్తం నుండి ఎక్కువ మొత్తాన్ని ఏ పత్రికాధిపతి కూడ ఉపయోగించ కూడదు.

ఏ పత్రికా యజమానియైనా మార్చి 31వ తేదీ అనంతరం యివ్వబడే పర్మిటు షరతుల ననుసరించి తప్ప ఇండియాలో ఎవరివద్దనైనా గాని ఏప్రిలు 10 వ తేదీ తరువాత కాగితం కొనటంగాని సరకేదిని బదులుటగాని చేయరాదని కంట్రోలు ఉత్తరువును సవరిస్తూ ఇండియా ప్రభుత్వం యీ నం ప్రకటన చేసారు.

యజమానులు పనివారికి ఆహారపదార్థములు

న్యూఢిల్లీ, మార్చి 31:—

యజమానులు తమ పనివారికి అవసరమైనపుడు వారి కుటుంబాలకు ఆహారపదార్థములు సప్లయిచేయాలని ఇండియా ప్రభుత్వము యిటీవల చేసిన నిబంధనలలో ఒకసవరణ చేసెను. పనివారికి అట్టి ఆహారపదార్థములు సప్లయిచేయ కల్పించుటకు యజమానులపై నిర్బంధముగా యుట్టి ఉత్తరువుచేయుట ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని వివరింపబడుచున్నది. (అ. ప్రె.)

కలకత్తాలో దీపాలసంఖ్య తగ్గింపు

కలకత్తా, మార్చి 31 —

అగ్నిదీపాలు వెలిగించుటానికి కావలసినంత వరకు సేవిఖారణమున కలకత్తా వీధి దీపాల సంఖ్యను తగ్గించుటకు కలకత్తా కార్పొరేషను యీనాడిదినం నిశ్చయించెను. (అ. ప్రె.)

బెంగాలులో మంత్రులపాలనకు స్వస్తి

(1 వ పేజి తరువాయి)

దేరుగా రాజీనామాల సొసంగవలసిన అవసరము లేదు. వెంటనే రాజీనామా నివ్వవలెనని గవర్నరు తొందరచేయుటవల్ల హక్కుగారు రాజీనామా నివ్వవలసి వచ్చెను, పైపు చేయబడిన రాజీనామాలేఖను సిద్ధముగానుంచి, తన మంత్రివర్గమువారితో నాలోచించు వ్యవధియివ్వకుండా ఆయనచేత రాజీనామా నిప్పించిరి. మాకు తెలిసినంతవరకు రాజీనామానిచ్చు ఉద్దేశ్యము హక్కుగారికి లేదు. ముస్లిమ్ లీగువారు ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానమును ప్రతిఘటించి ఓడించుటకు మేము సిద్ధపడుచుంటిమి. ప్రతి పక్షములకంటె 80 ఓట్లు మాకు యెక్కువగా నుండెను. అదివరకు మీర, యిరోపియన్ సభ్యులు మెసర్సు తరగతి సభ్యులు యొందరు కలిసి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానములు రెండు వీగిపోయియుండెను. సావర్థమైనన్ని పార్టీలవారితోగాక అన్ని పార్టీల ప్రతినిధులతోకూడిన మంత్రివర్గ మేర్పరుచుట హక్కుగారి ఉద్దేశమై యుండెను.

గవర్నరు అక్రమచర్య

బలవంతముచేసి, హక్కుగారిచే రాజీనామా నిప్పించినందువల్ల ఏర్పడిన స్థితి కేవలము గవర్నరు అక్రమచర్యవల్లనే సదయించినది. మరునాడు ఎసెంబ్లీలో గ్రాంట్లపై కోత తీర్మానములు ప్రతిపాదింపబడనున్న సమయమున హక్కుగారిని త్వరపెట్టి రాజీనామా నిప్పించిరి. ఇందుకు మేము యిందు మూలకముగా ఆసమ్మతి దెలుపుచున్నాము. గవర్నరు చర్య రాజ్యాంగ విధానమునకు కేవలము విరుద్ధము.

క్రొత్త మంత్రివర్గ మేర్పరచు ప్రయత్నము

మేము రాజీనామాలనిచ్చి, మరియొక మంత్రివర్గ మేర్పరచుటకు ఖ్వాజా నాజిముద్దీన్ గారుచేయుచున్న ప్రయత్నములలో తోడ్పడవలెనని గవర్నరు కోరినందుకుగూడ మేము విస్మయపడుచున్నాము. నాజిముద్దీను గారికి మెజారిటీ లేదు. మంత్రివర్గ మేర్పరచు విషయమై విచారణ జరుపవలెనని గవర్నరు ఫర్ నాజిముద్దీనును కోరుట ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్సుకు విరుద్ధము.

మెజారిటీని మైనారిటీచేయు ప్రయత్నం

శాసనసభలలో మెజారిటీగలవారు ఫజలుల్ హక్కుగారు తప్ప మరి యొకరు లేకపోవుటచే గవర్నరు 93 సెక్షనుక్రింద రాజ్యాంగ విధానము రద్దు చేయుటయు, లేదా ఇందుకు ప్రత్యామ్నాయంగా నాజిముద్దీన్ గారికి తోడ్పడవలెనని కోరుటయు చాల ఆక్షేపణీయము. కృత్రిమములను, రాజ్యాంగ విరుద్ధములునగు పద్ధతుల ద్వారా రాజ్యాంగవిధానమును భగ్నము చేయుటమాత్రమేగాక మైనారిటీని మెజారిటీగా మార్చ ప్రయత్నించుచున్నారని తెలుపుట వలకాశము కలుగుచున్నది.

రాజ్యాంగ విధానమునకు భిన్నముగా గవర్నరు ఆజ్ఞలు జారీచేయుచుండెను. ఇప్పుడు ఒక మతవర్గమునకు పరిపాలనాధికారము నొప్పజెప్ప ఆయన ప్రయత్నించుచున్నాడు. ఇందువల్ల చాల అనర్థము కలుగునని మేము చెప్పవలసియున్నది. రాజీనామా నివ్వనిచో మేము బర్తరఫ్ చేయబడుస్థితి యేర్పడెడిది.

హక్కు మంత్రివర్గము గవర్నరుకు యిష్టముతేదనియు, గవర్నరు ఒక మతవర్గమునకు అధికారమొసంగ జూచుచున్నాడనియు ఈ 16 నెలలలో ప్రబలిన వదంతు లిప్పుడు నిజమగుచున్నవి.

హక్కు మంత్రివర్గ మేర్పడుటలో చాల ఆలస్యము జరిగెను. ఆయన మంత్రివర్గమున కనేక యిబ్బందులు కలిగించిరి. ఆయన మంత్రివర్గమునోపల అధికారులు సానుభూతితో ప్రవర్తించి యుండలేదు. ఈకారణములవల్ల నూతన అభిప్రాయములు ఏర్పడుచున్నవి.

మేము రాజీనామా నిచ్చినట్టు భావింపవలెను.

ఇండియాకు సప్లయి మిషను

లండను, మార్చి 31:—

ఇంగ్లాండులో సరఫరా మంత్రివర్గం వారు ఎ. యస్. యల్. ఇలియట్ గారి నాయకత్వమున ఇండియాకు ఒక సప్లయి మిషను పంపుచున్నారు. ఇలియట్ గారు వెంటనే ఇండియాకు బయల్దేరారు. ఈస్టర్న్ గ్రూప్ సప్లయి కౌన్సిలు సభ్యదేశాలకు సరఫరా విషయాలకు యీ సప్లయి మిషను నూచుకొనును.

నెల్లూరులో విద్యాపన్ను హెచ్చింపు

నెల్లూరు, మార్చి 30 —

నెల్లూరు మునిసిపలు పరిమార్దులలోనుండు ఖాళీస్థలములుకాక యితర యావత్తు ఆస్తుల యొక్క (ఇండ్లు మొదలగు) వార్షిక విలువపై విధింపబడియుండు విద్యాపన్నును నూటికి ½ నుంచి ⅝ వంతు జాస్తిగా విధించునట్లు తీర్మానముచేయబడినది. నూటికి ⅝ వంతు జాస్తిగా 1-4-1943 నుండి విద్యాపన్ను నెల్లూరు మునిసిపాలిటీలో వసూలుచేయబడును అని నేడు ప్రకటించబడినది. (స్వ. వి.)

భారత అసెంబ్లీలో ప్రభుత్వబిల్లులు

న్యూఇండియా ప్లానింగు గ్రూపుల నిర్మాణం

ఢిల్లీ, మార్చి 31:—

కేంద్రశాసనసభయందు నేడు సభా నాయకులగు సర్ సుల్తాను అహమ్మదుగారు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు, న్యూ ఇండియా ప్లానింగు గ్రూపులు సుమారు 100 ఆవరకే ఏర్పడినవనియు యుద్ధానంతర ఆర్థిక పరిస్థితులగూర్చి అవి చర్చించుచున్నవనియు చెప్పిరి. అవి కేవలం అధికారేతర సంఘములు. జాతీయ యుద్ధరంగం యీపనికిపూనుకొలేదు. కాని అందలి ఉద్యోగులు కొందరు యీ గ్రూపులలో నున్నారు. ప్లానింగు గ్రూపులలో కేంద్రసంఘం విశ్వసనీయాంశములను సూచించును గాని, ప్రావిన్షియల్ ప్రాదేశికాలను శాఖాసంఘాలు విధిగా అంగీకరించవలసిన అవసరంలేదు, అని చెప్పిరి.

కలకత్తాలో ప్రేమచందు రాయచందు రిజిస్ట్రేషన్ ఆఫీసు స్థాపించుచు ఒక సవరణచట్టం సభలో ఆమోదించబడెను.

ప్రభుత్వబిల్లులు

కర్మాగారముల యజమానులు తమవద్ద నున్న ఉద్యోగులకు యుద్ధ భీమాలు, సాధారణ భీమాలు చేయించవలసిన విధి విధ్యయించు డా॥ అంబేద్కరుగారి చట్టము సెలక్టుకమిటీకి పంపుటకు అంగీకరించబడెను.

ఈ చట్టం కొన్ని తరగతుల పనివారికి సౌకర్యంగావుండునట్లు తయారుచేయబడినదనియు, యితరక్లాసులకునూ మున్ముందు వర్తింపజేయుటకు అవకాశం గల దనిరి డా॥ అంబేద్కరుగారు తెలిపిరి. అస్సాం ప్రాంతీయమున్న ప్రస్తుతం యుద్ధానికి చేరువ కాలేదు కనుక దానికి వర్తింపజేయుటవలనే నదనియు, అవి యుద్ధరంగానికి చేరువయినచో వాటికిని చట్టంవర్తింపజేయబడు ననియు చెప్పిరి.

ఢిల్లీ విశ్వవిద్యాలయచట్టం

తరువాత సభలో ఢిల్లీ విశ్వవిద్యాలయ చట్టము చర్చింపబడెను. డిగ్రీ కోర్సు 3 సం॥లు చదువవలసిన దిగ ఏర్పాటుచేయుటయు, హైస్కూలు కోర్సుకు ఒక ఏడాది కలుపుటయు, తత్సంబంధ పాఠ్యక్రమ నియమములకు యీచట్టమునందు యేర్పాటులు చేయబడినవి. విద్యాశాఖ కార్యదర్శి సైనసు గారు చట్టం సెలక్టు కమిటీకి పంపమని ప్రతిపాదించిరి. నవల్‌రాయి గారు ప్రజాభిప్రాయం ప్రకటింప ప్రతిపాదించిరి.

విద్యా కమిషనరు జాన్ సార్జంటుగారు యీ మార్పులు చేయవలెనని ఐదేండ్ల క్రిందటే సెంట్రలు అడ్వైజరీ బోర్డువారు సూచించిరనియు, కేంద్రప్రభుత్వం క్రింద నున్న విశ్వవిద్యాలయము రాష్ట్రాలకు ఆదర్శంగా వుండవలెననియు చెప్పిరి.

నవాబుజదాలికరు అలీఖాన్‌గారు ప్రతికూలంగా మాట్లాడుచు, ఈ పాఠ్య ప్రణాళిక జీతం యివ్వరచ్చును. గాని, పాఠ్యభాగాలను నియమించాలను పరచు కాలులేదనియు, ఈవిశ్వవిద్యాలయంలో మాత్రం మూడేండ్ల చదువు డిగ్రీ పెట్టిన యితర విశ్వవిద్యాలయములతో పోట్లాడుకుననే యని చెప్పిరి. చర్చ నేడు ముగియలేదు.

నోటీసు

బెజవాడ, సరస్వతీపిక్చర్‌పాలెస్ ప్రొప్రైటర్‌పైన పరువునష్టం ఫిర్యాదు కొట్టివేయబడినది

జాయింటు, 2వ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకోర్టు (22—3—43).

సి. సి. నెం. 1728 ఆఫ్ 1942.

1942 సం॥ జూన్ నెలలో, బెజవాడ సరస్వతీ పిక్చర్ పాలెస్ ప్రొప్రయిటరు వాసిరెడ్డి వెంకటసత్యనారాయణ ప్రొప్రైటరుగా తదితరకష్టమైన కొంతమంది ప్రోటెస్టుల వల్లనే పిటీషనులు దాఖలుచేసిరి. దిన్నా వెన్నీ వ్యవహారాలు, తనపైన విరోధముతో ఎల్లపల్లి రాజా యుల్ క్షోభం కలుగజేసుకొని, నడిపించుచున్నవనిన్నీ, సదరు రాజా, కల్యాణరావుతో యింకా యీ కుట్రలో భాగస్వాములు కొందరి సహాయముతోను యీ ప్రెస్సు వ్యవహారములను నడిపించుచున్నవనిన్నీ, ప్రతివాదియైన సత్యనారాయణపేరను వాదించెను. పైవాదనకు సంబంధించిన ఆరోపణ పత్రమును కలిగించుచున్నదని సదరు సుందరరామశర్మ సత్యనారాయణగారిపై యీ క్రిమినల్ కంప్లైంటును స్వయముగా దాఖలుచేసెను. సత్యనారాయణగారు, తాను సదరు ఆరోపణ సూద్దేశములతోను, స్వప్రయోజనాలను కాపాడుకొనుటకును, చేసితిని తెల్పు మాజిస్ట్రేటుగారియెదుట ఒక స్టేటుమెంటును దాఖలుచేసెను.

ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారు ముద్దాయి చేసిన స్టేట్‌మెంటు లా ప్రకారము పరువునష్టపు నేరము క్రిందికి రాదని నిర్ధారించుచు కేసు కొట్టివేసిరి. ఫిర్యాదుచేసినవారి తరఫున నరసింహాచారియరు గారును, ముద్దాయి తరఫున లాయర్లు, శ్రీనివాసులు, యెం. కృష్ణారావు గార్లును వాదించిరి.

ఆహార ధాన్యాలు నిల్వ చేయడం

ప్రజలు అనుభవించుచున్న ఇబ్బందులు

కర్నూలు పురపాలకసంఘ సమావేశంలో చర్చ

(మా విశేషవిలేఖరినుండి)

కర్నూలు, మార్చి 30:—

పరకులను దాచిపెట్టడం

వ్యవహార అధికారుల విచారణ

అధికార్ల వివాదము

బనగానపల్లెలో సిస్సు లెవినవసం

"కొండపాడు వర్తకులు సభ"

కర్నూలులో ఆహారధాన్యాల లూటీ

పోలీసు లాఠీఛార్జి—వెక్కు మందికి గాయాలు

కర్నూలు, మార్చి —

నిరులేకపోతే పంటలెట్లు పండును?

సత్తెనపల్లి ఆహారకమిటీ

ధర్మవరంలో జొన్న పైరు ఎగుళ్లు

మొసనపల్లెలో ధాన్యం ధరలు

కొత్తగోపవర గంట సెంగరఘాట్లుగాదు

గ్రామకక్షల నిర్మూలన

గ్రామోద్యోగుల ప్రథమధర్మం

రాయలసీమ గ్రామోద్యోగుల సభలలో ప్రసంగాలు—తీర్మానాలు

సభ ప్రారంభము

కార్యదర్శి నివేదిక

అధ్యక్ష ప్రసంగము

తీర్మానములు

గ్రామాలలో కక్షలు

చిల్లర పాదినందుకు

పెద్దాపురం వర్తకులకు జరిమానాలు

పెద్దాపురం, మార్చి 30:—

జరిమానాలు	రు.
	1000
	1000
	1000
	500
	400
	400
	400

(స్వ. వి.)

రెండవదినం కార్యక్రమం

అనంతపురం, మార్చి 29.—

ఆంధ్రదేశానికి అమూల్యమైన కానుక

అనవమాన రచయితలయిన

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి

ఆత్మబలి (నవల)

ఈ 4 వ తేదీనుంచి ఆంధ్రవారపత్రికలో

వరుసగా ప్రచురణ అవుతుంది

ఒరిస్సా ఆంధ్రుల ఇబ్బందులు

సర విజయాగారికి బరంపురం ప్రాంతంవారి మెమోరాండం

బరంపురం, మార్చి 27:—

మెమోరాండం

బహూకృతి ప్రధానము

ఖమ్మంమెట్టు విజ్ఞాననికేతనం

ఖమ్మంమెట్టు, మార్చి 28:—

బాండూరులో ఆర్యవైశ్యవిద్యార్థుల భోజనవసతిగృహము

కార్యక్రమం

కాళేశ్వరుమంపు సంస్కారము

ఆంధ్రదేశ వార్తలు

చిన్నగంజాం

చీరాల, మార్చి 28:— చిన్నగంజాము సంగాయిబోర్డు అధ్యక్ష ఎన్నిక యిటీవల జరుపబడెను. శ్రీయుత పొట్టి వీరరాఘవయ్యగారు (కాంగ్రెసు) అధిక సంఖ్యాకమగు ఓట్లతో అధ్యక్షులుగా ఎన్నుకొనబడి పదవికి బాధ్యత వహించినారు. (స్వ. వి.)

చీరాల

మార్చి 27:— ఈపూరి వైశ్యశ్రేష్ఠులగు శ్రీయుత గుంటూరు శేషయ్యగారి కుమారుని వివాహసందర్భమున నిన్న వారింటిలో మిత్రులకు టీపార్టీ అల్పాహారవిందును గావించిరి. అనంతరం 'గానగంధర్వ' బ్రహ్మశ్రీ చీరాల బాలకృష్ణమూర్తిగారిచే సంగీత పాటకచ్చేరి జరుపబడెను. (స్వ. వి.)

ధర్మవరము

మార్చి 29:—

చీరాల

కర్నూలు

కా వ లె ను

సిగరెట్లు ఏజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గోల్డెన్ పొగాకు … యేజంట్లు … ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వి. పి. పి. గా పంపబడవు. 3 (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

పశుపోషణ, పంటల అభివృద్ధిచేసిరి, రైతులదుస్థితి మారదు

రైతుకు ఈ దుస్థితి పోవటానికి … గుంటూరుసీమ రైతుసంఘంవారు రైతు హరికథ, బుర్రకథ నాటకము వ్రాయించి రైతువాఙ్మయ సేవచేశారు.

బహిష్టు … Dr. B K. BHADURY, Sirajganj, (Bengal) B. A. R.

కురుపులు, మొటిమలు, వ్రణాలకు అమోఘమయిన ఔషధాన్ని వాడి చూడండి.

DDD PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY LTD.

బొంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బొంబే మ్యూచుయల్ బిల్డింగు,

సిరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

నెల్లూరు.

రక్త—దోషాంతక్

(రిజిష్టర్డు)

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD. (Sec'd)

హెడ్డాఫీసు: హైదరాబాదు, దక్కను.

దేశభక్తుని తైలవర్ణ చిత్రము

చిత్రించి ఆసహాయ సంస్థలో నుంచవలసినదట

ఆంధ్రమహాసభ స్థాయిసంఘం తీర్మానాలు

రాజమహేంద్రవరం, మార్చి 30:— ఈనెల 28 వ తేదీ యిక్కడ ... ఆంధ్రమహాసభ స్థాయిసంఘం సభలో ... తీర్మానాలు ఆమోదించబడినవి: —

[illegible]

రాయలసీమ పంక్తులపై నివేదిక

[illegible]

దేశభక్తుని తైలవర్ణ చిత్రము

[illegible]


కొల్లగోదావరిజిల్లా మిల్లు యజమానుల మహాజనసభ

[illegible]

భీమవరంపార్టీ నవరణ

[illegible]

నెల్లూరు "రైజింగ్ స్టార్" ఫుట్ బాల్ జట్టు



[illegible]

తెనాలి సబ్ కోర్టులో వికెటింగు

దొనేపూడి కేసులో శిక్షలు

(మా విలేకరుల సర్వీసుండి)

[illegible]

దొనేపూడి కేసులో ముద్దాయిలకు శిక్షలు

[illegible]

రాజకీయ ఖైదీల మార్పు

తెనాలి, మార్చి 29 —

[illegible]

గుంటూరులో

గొడవు వైద్య కేంద్ర, వార్షికోత్సవము

[illegible]

వి ఆ రు గొ న ం క ల్లు ఐ న వి ంతి విరాళాలు

[illegible]

వట్లూరు - తెనాలి కాల్వలో మునిగిపోయింది

[illegible]

ఆహార పదార్థముల సప్లై

సహకార పద్ధతులననుసరించి స్కీము

మదరాసు, మార్చి 31:—

[illegible]

సాముదాయిక జరిమానాలు

[illegible]

ఆలపెన్షనులు

[illegible]

విమానదళం వార్షికోత్సవం

[illegible]

మద్రాసులో కల్లోలం

[illegible]

సేకర్లుకు నిబంధనలక్రింద శిక్ష

[illegible]

శ్రీ ఆర్. బుక్కపట్నం రామానుజయ్యంగారు

[illegible]

మద్రాసు కార్పొరేషను

బడ్జెటు చర్చ

మదరాసు, ఏప్రిల్ 1:—

[illegible]

శ్రీ శ్రీ ఆలస్యానిదరుగారు

మదరాసు, మార్చి 31:—

[illegible]

శ్రీ స్వభానునామ సంవత్సరం పంచాంగాలు - కాలెండరులు

[illegible]

విదేశ ధరలు

లండను వెండి బంగారు

లండను, మార్చి 31,—

	కనపటి ధర	నేటిధర
వెండి నాణెము	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
జోన్సు బార్ బంగారు	8-8-0	8-8-0

లండను సెక్యూరిటీలు

లండను, మార్చి 31:—

	వనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సెక్యూరిటీలు (రం గాలన్సు)		
,, ,,	261¼	261¼
మలాం చేసిన నోటిస్ వారిరేటులు		
(రుపాయి ... బాండు)	25½	25½

లండను మారకము

లండను, మార్చి 31:—

ఉందిపిలాద	కనపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4 02-1/2	4 02-1/2
,,	4.03½	4.03½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4 47	4 43/4 47
,, బటవియా	17.3/17 4	17 3/17 4
,, బొంబాయి(టీ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (ఏ)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

లండను, మార్చి 31:—

[illegible]

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఏప్రిల్ 1:—

[illegible]

చక్కెర

[illegible]

ధాన్యపు ధరలు

[illegible]

ఇండియా జనాభా లెక్కలు

ఢిల్లీ, మార్చి 31:—

[illegible]

జనసంఖ్య వివరాలు

[illegible]

ఆంధ్రపత్రిక

చందా హెచ్చింపు

ప్రభుత్వమువారి న్యూస్ పేపర్ కంట్రోల్ ఆర్డినెన్సును అనుసరించి 1-4-1943 నుండి మా పత్రికల చందాలు ఈ దిగువరీతిని హెచ్చించుచున్నాము.

ఆదివారం వెలువడే వారపత్రిక

సంవత్సర చందా	రు. 9-12-0
అర్ధ సంవత్సర చందా	రు. 5-0-0

విడిప్రతిక 3 అణాలు.

దినపత్రిక అదివారపు సంచికతోసహా

సంవత్సరం చందా	రు. 48-0-0
అర్ధ సంవత్సర చందా	రు. 24-8-0
3 మాసముల చందా	రు. 12-8-0
నెలచందా	రు. 4-1-0

దినపత్రిక ఆదివారపు సంచికలేనిపట్ల

సంవత్సరం చందా	రు. 40-0-0
అర్ధసంవత్సరం చందా	రు. 20-8-0
3 మాసముల చందా	రు. 10-4-0
నెల చందా	రు. 3-8-0

విడిప్రతిక 2 అణాలు.

ముందటి కట్టుబడికొరకు అడ్వాన్సుగా చెల్లించిన చందాలు 1-4-43 నుండి పై కట్టుబడికొరకు పరిష్కరించబడును.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

[illegible]

బంగారు వెండి ధరలు

[illegible]

రాజంపేట పాఠకులకు మనవి

[illegible]

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఒంగోలు పాఠకులకు మనవి

[illegible]

మేనేజరు, ఆంధ్రపత్రిక.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.